# రైతుల నగదు రవాణాలో సడలింపు ఇవ్వాలి

## మార్కెట్‌లో అడ్తి, ఖరీదు వ్యాపారులతోపాటు రైతుల ఆందోళన


మార్కెట్‌లో నిరసన తెలుపుతున్న వ్యాపారులు, రైతులు

కాశీబుగ్గ, అక్టోబర్ 19 : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో రైతులు, అడ్తి, ఖరీదు వ్యాపారులకు నగదు రవాణా పరిమితులపై సడలింపు ఇవ్వాలని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కోరారు. గురువారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో అడ్తి, ఖరీదు వ్యాపారులతో పాటు రైతులు మూడు గంటలపాటు నిరసనలు తెలుపగా కాంటాలు నిలిపారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ తాము విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు, వరంగల్ సీపీతోపాటు జిల్లా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. వరంగల్ మార్కెట్‌లో రోజు వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించే క్రమంలో వర్తక సంఘం ద్వారా రైతులు అడ్తిదారులకు భారీ మొత్తంలో నగదు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉండడం వలన నగదు తీసుకెళ్లే క్రమంలో రైతులు, వ్యాపారులు పోలీసుల తనిఖీలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నగదు రవాణ పరిమితులపై సడలింపు ఇవ్వాలని కోరారు. చాంబర్ ప్రతినిధులు, అడ్తి, ఖరీదు వ్యాపారులు, రైతులు, వివిధ కార్మిక వర్గాలు పాల్గొన్నారు.

### ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకుపోయిన జేడీఎం మల్లేశం

మార్కెట్‌లో అడ్తి, ఖరీదు వ్యాపారులతోపాటు రైతులు ఆందోళన చేస్తున్న క్రమంలో వెంటనే స్పందించిన మార్కెటింగ్‌శాఖ జేడీఎం ఎన్నారపు మల్లేశం, డీఎంవో పాలకుర్తి ప్రసాద్‌రావులు జిల్లా కలెక్టర్, రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయిల దృష్టికి తీసుకెళ్లారు. వారు జిల్లా కలెక్టర్‌తోపాటు రాష్ట్ర ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, తొందర్లోనే ఎన్నికల నిబంధనల ప్రకారం నగదు తరలింపు విషయంపై ప్రకటిస్తామని తెలిపారు.

# పంచాయతీలకు సొంత భవనాలు

- కొత్తగా ఆవిర్భవించిన జీపీలకు మహర్దశ
- భవనాలు శిథిలావస్థలో ఉన్న గ్రామాలకూ నిధులు
- వరంగల్ జిల్లాలో 192 భవనాల నిర్మాణానికి రూ.38.40 కోట్లు
- ఇప్పటికే పదిహేను భవనాల నిర్మాణం పూర్తి
- జనవరిలోగా అన్నీ అందుబాటులోకి..

వరంగల్, అక్టోబర్ 19(నమస్తేతెలంగాణ) : పల్లెల సమగ్ర ప్రగతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకువెళ్తున్నది. పల్లె ప్రగతి కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చింది. పచ్చదనం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. ఊరూరా నర్సరీ, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. డంపింగ్‌యార్డు, వైకుంఠధామం నిర్మించింది. ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ లేదా ట్రాలీ ఆటోను కేటాయించింది. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది కొరత తీర్చింది. నిర్వహణ కోసం ప్రతి గ్రామ పంచాయతీకి నెలనెలా నిధులు ఇస్తున్నది. వెరసి పల్లెల రూపురేఖలు మారిపోతున్నాయి. అభివృద్ధిలో ప్రతి గ్రామం పోటీపడుతున్నది. ఏటా పలు గ్రామాలు ఉత్తమ పంచాయతీలుగా జాతీయ స్థాయిలో అవార్డులను దక్కించుకొంటున్నాయి. ఈ క్రమంలో కొత్త పంచాయతీలతో పాటు కార్యాలయ భవనాలు శిథిలావస్థలో ఉన్న గ్రామాల్లో ప్రభుత్వం సొంత భవనాలు నిర్మిస్తున్నది. ఒక్కో గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణం కోసం రూ.20 లక్షల చొప్పున కేటాయిస్తున్నది. ప్రతి భవనాన్ని 976 చదరపు అడుగులతో నిర్మిస్తున్నది. సర్పంచ్, కార్యదర్శికి ఒక్కో గది, స్టోర్ రూం, మీటింగ్ హాల్, టాయిలెట్ బ్లాక్ ఉండేలా ప్రభుత్వ ఇంజినీరింగ్ విభాగాల అధికారులు డిజైన్ చేశారు.

### నిర్మాణం చేపట్టినవి ఎన్నంటే..

వరంగల్ జిల్లాలో 192 గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాల నిర్మాణానికి రూ.38.40 కోట్లు మంజూరు చేసింది. వీటిలో రూ.26.60 కోట్లతో 133 భవనాల నిర్మాణానికి పంచాయతీరాజ్, రూ.11.80 కోట్లతో 59 భవనాల నిర్మాణానికి గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ విభాగం టెండర్ల ప్రక్రియ నిర్వహించింది. టెండర్లు ఖరారైన తర్వాత ఆయా గ్రామాల్లో భవనాల నిర్మాణం చేపట్టింది. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం చేపట్టిన 133 భవనాల్లో మండలం వారీగా చెన్నారావుపేటలో 6, దుగ్గొండిలో 14, గీసుగొండలో 12, ఖానాపురంలో 5, నల్లబెల్లిలో 14, నర్సంపేటలో 9, నెక్కొండలో 17, పర్వతగిరిలో 19, రాయపర్తిలో 15, సంగెంలో 13, వర్ధన్నపేటలో 9 ఉన్నట్లు ఇంజినీర్లు వెల్లడించారు. 192 గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాల్లో పదిహేనింటి నిర్మాణం పూర్తయింది. సంగెం మండలంలోని వెంకటాపురం హవేలి, కాపులకనపర్తి, గవిచర్ల, నర్సానగర్, గీసుగొండ మండలంలోని అనంతారం, ఎలుకుర్తి, హర్జ్యాతండా, నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లె, పర్వతగిరి మండలం మూడెత్తులతండా, అనంతారం, దూపతండా గ్రామాల్లో భవనాల నిర్మాణం పూర్తయినట్లు పీఆర్ కార్యనిర్వాహక ఇంజినీర్ శంకరయ్య వెల్లడించారు. తమ విభాగం చేపట్టిన వాటిలో నెక్కొండ, సంగెం, నల్లబెల్లి, చెన్నారావుపేట మండలాల్లోని లావుడ్యానాయక్‌తండా, బాలునాయక్‌తండా, మేడపల్లి, ఖల్‌నాయక్‌తండా గ్రామాల పంచాయతీ కార్యాలయ భవనాల నిర్మాణం పూర్తయిందని గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం ఈఈ హైమవతి చెప్పారు.

### జనవరి నెలాఖరు టార్గెట్..

గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాల నిర్మాణాన్ని జనవరి నెలాఖరులోగా వందశాతం పూర్తి చేయాలని అధికారులు టార్గెట్ పెట్టుకున్నారు. ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీ భవనాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ప్రావీణ్య భవనాల నిర్మాణంపై ఇంజినీరింగ్ విభాగాల అధికారులకు లక్ష్యాలు నిర్దేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షిస్తున్న అన్ని భవనాల నిర్మాణాన్ని డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నట్లు ఈఈ హైమవతి పేర్కొన్నారు. తమ విభాగం పర్యవేక్షిస్తున్న భవనాలన్నింటిని కూడా జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు పీఆర్ ఈఈ శంకరయ్య తెలిపారు.

### పురుగుల మందు తాగి

# యువకుడి ఆత్మహత్య

శాయంపేట, అక్టోబర్ 19 : ఆర్థిక ఇబ్బందులతో గూడూరు రాము(30) గురువారం జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై దామెరుప్పుల దేవేందర్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. పరకాలకు చెందిన గూడూరు సునీతారాజు దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుమార్తె నవ్యకు వివాహం జరిపించారు. గూడూరు రాజుకు సంవత్సరం క్రితం ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. దీంతో కుటుంబం బాగోగులను కుమారుడు గూడూరు రాము చూసుకుంటున్నాడు. టైలరింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు అధికం కావడంతో రాము మద్యానికి బానిసైనట్లు తెలిపారు. రోజూ మద్యం సేవించి వస్తుండటంతో తల్లిదండ్రులు తాగవద్దని మందలించారు. ఈనెల 18న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు పోయినట్లు తెలిపారు. మండలంలోని నర్సింహులపల్లి గ్రామ శివారులోని రోడ్డుపై రాము పురుగుల మందు తాగి పడిపోయి ఉన్నట్లు స్థానికులు తల్లిదండ్రులకు ఫోన్‌ద్వారా సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న రామును పరకాలలోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే రాత్రి చనిపోయినట్లు తెలిపారు. మృతుడి తల్లి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

# గుర్తు తెలియని కారు ఢీకొట్టి యువకుడు మృతి


నాగూర్‌వలి(ఫైల్)

శాయంపేట, అక్టోబర్ 19 : రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని గుర్తు తెలియని కారు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టగా తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శాయంపేట మండలం మాందారిపేట బస్ స్టేజీ సమీపంలో గురువారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం.. శాయంపేట గ్రామానికి చెందిన షేక్ నాగూర్‌వలి(23) స్థానికంగా ఏయిర్‌టెల్ డిస్ట్రిబ్యూటర్ వద్ద సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా నాలుగేళ్లుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గురువారం విధులు ముగించుకుని ఏయిర్‌టెల్ సీఎస్‌ఎం రవికాంత్‌తో కలిసి కొత్త ద్విచక్రవాహనం కొనుగోలు చేయడానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో మాందారిపేట సమీపంలోని శ్రీసాయి వైన్స్ వద్ద రోడ్డుపై ఇద్దరు నడుచుకుంటూ వెళ్తుండగా శాయంపేట నుంచి మాందారిపేట వైపు కొత్త కారు వేగంగా వెళ్తూ వెనుక నుంచి నాగూర్‌వలిని ఢీకొట్టింది. నాగూర్‌వలి ఎగిరి కిందపడగా తలకు తీవ్ర గాయాలై రక్తస్రావమైంది. గాయాలతో కొట్టుమిట్టాడుతున్న నాగూర్‌వలిని స్థానికులు దగ్గరలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు స్థానికులు చెప్పారు. కారును సీసీ కెమెరాల ద్వారా గుర్తిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ ఘటనతో నాగూర్‌వలి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# శివనగర్‌లో పేకాడుతున్న నలుగురి అరెస్టు

### రూ.78,420 స్వాధీనం

ఖిలావరంగల్, అక్టోబర్ 19 : మిల్స్‌కాలనీ పోలీసు స్టేషన్ పరిధిలో పేకాడుతున్న నలుగురిని వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని నగదును, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ తెలిపిన ప్రకారం.. శివనగర్‌లోని సిక్కులవాడలో పేకాడుతున్నట్లు వచ్చిన విశ్వాసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐ ఎల్ పవన్‌కుమార్, ఎస్సై ఈ నర్సింహారావు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పేకాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.78,420నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకొని మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు.

### మామునూరు పీఎస్ పరిధిలో..

కరీమాబాద్, అక్టోబర్ 19 : విశ్వసనీయ సమాచారం మేరకు మామునూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.32వేల నగదు, 3సెల్‌ఫోన్‌లు, నాలుగు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని తదుపరి విచారణకు మామునూరు పోలీసులకు అప్పగించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# కొమ్మాల వద్ద నగదు పట్టివేత

గీసుగొండ, అక్టోబర్ 19 : ఎన్నికల కోడ్ అమల్లోకి రావటంతో పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. గురువారం మండలంలోని కొమ్మాల బస్ స్టేజీ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా వరంగల్ నుంచి నర్సంపేటకు వెళ్తున్న సుఖవాసి లక్ష్మి తన కారులో రూ.2,39.500ల నగదును గుర్తించి పోలీసులు పట్టుకున్నారు. ఆ నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవటంతో సీజ్ చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా తమ అవసరాల కోసం డబ్బులు తీసుకెళ్లే వారు సంబంధించిన పత్రాలను వెంట తీసుకోరావాలని ఆయన సూచించారు. ఎంపీడీవో వీరేశం, ఎస్సై శ్వేత పాల్గొన్నారు.


పట్టుబడిన నగదు చూపుతున్న సీఐ రామకృష్ణ

**PUBLIC NOTICE**

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Warangal-1 బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి భారతపు రమ, భర్త: రాజు గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

The Open plot situated at Mamnoor (V) out of Sy.Nos. 263/A, 263/A/1, 263/B, 342/C/1 within the Grampanchayath Board, Mamnoor, Mandal Hanamkonda District: Warangal and within the Registration Dist. Warangal and Sub-Dist. Wardhannapet. The total area of the plot measuring to extent of 115.50 Sq.yds or 96.56 Sq.mts in Plot No.27 (Part) there is no nearest house and it is not covered any war and block. East: Remaining Plot No. 27 (Part) of Vendor Sold to T. Nagaraju, West: Plot No. 26, North: Land of Vendor, South: 30fts wide Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Warangal-1 బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి సంగి నరేష్, తండ్రి: సంగి చంద్రయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

All the Plot No. 180 (Part) admesuring 133.33 Sq.yds or 111.48 Sq.mts located in Sy.Nos. 428/A1, 429/A, 430/A, 433/C and 434/B of Urus Revenue Village, Khila Warangal Mandal and Warangal District situated at Rajeev Nagar, Covered by the KUDA approved layout vide D.P. No. 32/2003 and within the limits of Greater Warangal Municipal Corporation and within the Registration District, Warangal and in the jurisdiction of the Sub-Registrar, Warangal (Fort), within the following boundaries East: 40fts Wide Road, West: Plot No. 185, North: Plot No. 180 (Part) of Gumte Rajesh, South: Plot No. 181.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**





★GNM నర్సులు, అనుభవం గల LAB టెక్నిషియన్స్ & OT అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM
NTW-0305

★Receptionist & Pre primary teachers in School, Requirements: Female, Fluent English, Any Degree/ B.Tech, Salary: 5000/- to 8000/-, # Opp. Rio Water Plant, Gopalpur, HNK. 8309245271.
NTW-321569

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565